# ఎంసీఐ వివాదం కొలిక్కి వచ్చింది

**ఎలిజిబిలిటీ సర్టిఫికెట్ విషయంలో మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎం.సి.ఐ.) నిబంధనలు మార్చటంతో మొదలైన సమస్య ఇప్పుడో కొలిక్కి వచ్చింది. చైనా మొదలైన దేశాల వైద్యవిద్యాసంస్థల్లో అడ్మిషన్లు పొంది కూడా, బ్యాంకుల్లో విద్యారుణాలు లభించక సతమతమవుతున్న విద్యార్థులూ, తల్లిదండ్రులకు ఊరటనిచ్చే విషయమిది.**


BHATH
mputer Studies (SIMACS)
Affiliated to O.U)
R.R.Dist- 501 301
Management quota
MCA
284077/80,
34/ 9885170233

COLLEGE
University)
s, Hyderabad -34.
SEATS AVAILABLE UNDER MANAGEMENT QUOTA
Call : 23396179
9948336179


విదేశాల్లో ఎంబీబీఎస్ చదవదల్చినవారు ఎం.సి.ఐ. నుంచి ఎలిజిబిలిటీ సర్టిఫికెట్ పొందటం తప్పనిసరి. 'ఇండియన్ మెడికల్ కౌన్సిల్ (ఐ.ఎం.సి.) చట్టం 1956 షెడ్యూల్స్‌లో పొందుపరిచిన విద్యాసంస్థల్లో చదవనిపక్షంలో ఎలిజిబిలిటీ సర్టిఫికెట్ ఇవ్వటం కుదరదని ఎం.సి.ఐ. ఈ ఏడాది జూన్‌లో పేర్కొంది. దీంతో మొదలైంది సమస్య.

❖ ఐ.ఎం.సి. చట్టంలో ఏ సవరణా చేయలేదు. కొత్తగా ఆదేశాలు జారీ కాలేదు. నూతన మార్పుల గురించి ఎలాంటి ప్రకటనలూ విడుదల కాలేదు.

❖ 1956 చట్టంలో నేపాల్, ఒకప్పటి సోవియట్ యూనియన్ దేశాల్లోని కొన్ని విశ్వవిద్యాలయాల ప్రస్తావన మాత్రమే ఉంది.

❖ 1956 చట్టానికి తర్వాత సవరణలు జరిగాయి.

❖ WHO ప్రచురించిన వరల్డ్ డైరక్టరీ ఆఫ్ మెడికల్ కాలేజెస్‌లో ప్రస్తావించిన అన్ని విద్యా సంస్థలనూ ఎం.సి.ఐ. గుర్తిస్తుందనేది 2001 సెప్టెంబరులో జరిగిన కీలక సవరణ. దీని ప్రకారమే 2002 నుంచి చైనా, కిర్గిజిస్థాన్, సి.ఐ.ఎస్. దేశాల్లోని వైద్యవిద్యాసంస్థల్లో ప్రవేశానికి ఎం.సి.ఐ. అనుమతిస్తూ వచ్చింది.

నాలుగేళ్ళుగా ఏర్పడివున్న క్రమపద్ధతి నుంచి ప్రస్తుతం వేరే తరహాకు ఎందుకు మార్చారనేది విద్యార్థుల, తల్లిదండ్రుల ప్రశ్న.

## న్యాయస్థానాల ఉత్తర్వులు

ఎం.సి.ఐ. ప్రతిబంధకాలను సవాలు చేస్తూ కేరళ, ఆంధ్రప్రదేశ్, ఢిల్లీ హైకోర్టుల్లో రిట్ పిటిషన్లు దాఖలయ్యాయి. విద్యార్థులకు అనుకూలంగా ఆదేశాలూ జారీ అయ్యాయి. చైనా డలియాన్ మెడికల్ యూనివర్శిటీలో ప్రవేశం పొందిన మహబూబ్‌నగర్ విద్యార్థిని ఆర్. శారద వేసిన పిటిషన్‌పై మన రాష్ట్ర హైకోర్టు ఆగస్టు 31న ఉత్తర్వులను జారీ చేసింది. షరతులేమీ లేకుండా ఆమెకు ఎలిజిబిలిటీ సర్టిఫికెట్‌ను ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చింది.



"సమస్యకు మూలకారణమైన 'ఐ.ఎం.సి. చట్టం 1956 షెడ్యూల్స్‌లో పొందుపరిచిన విద్యాసంస్థల్లో మాత్రమే చదవాల'నే నిబంధనలను తొలగించినట్లయింది."

సెప్టెంబరు 5న మరో కీలక పరిణామం జరిగింది. రెగ్యులేషన్స్ (ఎలిజిబిలిటీ సర్టిఫికెట్, స్క్రీనింగ్ టెస్ట్ రెగ్యులేషన్స్ 2002) ప్రకారం ఎలిజిబిలిటీ దరఖాస్తుఫారంలో మార్పు చేస్తామని ఎం.సి.ఐ. ప్రతినిధి ఢిల్లీ హైకోర్టుకు తెలిపారు. విద్యార్థులు తాము చదవబోయే విశ్వవిద్యాలయం పేరు, స్థాయి (status)ని తెలిపేవిధంగా కొత్తగా దరఖాస్తుఫారంలో చేరుస్తారు.

అసలు సమస్యకు మూలకారణమైన 'ఐ.ఎం.సి. చట్టం 1956 షెడ్యూల్స్‌లో పొందుపరిచిన విద్యాసంస్థల్లో మాత్రమే చదవాల'నే నిబంధనలను ఈ విధంగా తొలగించినట్లయిందని 'మెడికో-అబ్రాడ్' ప్రతినిధి వి.ఆర్. రామ్ తెలిపారు. విద్యార్థులపరంగా ఇది గొప్ప విజయమని ఆయన వ్యాఖ్యానించారు.